క్లుప్తంగా

పాఠశాల తనిఖీ



పాఠశాలను తనిఖీ చేస్తున్న ఎంఈఓ అనంతయ్య

కోడుమూరు రూరల్: మండలంలోని అల్లినగరం ప్రాథమికోన్నత పాఠశాలను ఎంఈఓ అనంతయ్య శనివారం తనిఖీ చేసి పాఠశాల రికార్డులను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండేలా పర్యవేక్షించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే ప్రతి విద్యార్థికి అర్థమయ్యే విధంగా పాఠాలను బోధించాలన్నారు. వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధిస్తున్న విధానాన్ని, నాడు-నేడు అభివృద్ధి పనులను పరిశీలించారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు

సి.బెళగల్: ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ శివశంకర్‌నాయక్ హెచ్చరించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో మండల కేంద్రంలో ఆక్రమణకు గురైన మల్లప్పగట్టును శనివారం ఆయన పరిశీలించారు. విచారించి కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుని, ప్రభుత్వ స్థలాలు, భూములను స్వాధీనం చేసుకుంటామన్నారు. అనంతరం ఇంటి పట్టా మంజూరు కోసం గ్రామస్తులు స్పందనలో చేసిన ఫిర్యాదుపై విచారణ చేసి నివేదికను వీఆర్వో శేఖర్‌తో నమోదు చేయించారు.

రేపటి నుంచి రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీలు

కోడుమూరు రూరల్: శ్రీచౌడేశ్వరీ దేవి తిరునాలను పురస్కరించుకుని దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కరరెడ్డి జ్ఞాపకార్థం ఈనెల 6, 7వ తేదీల్లో స్థానిక బాలుర హైస్కూల్ మైదానంలో రాష్ట్ర స్థాయి ఎడ్ల బండలాగుడు పోటీలు నిర్వహించనున్నట్లు శ్రీభూమాత రైతు సంఘం సభ్యులు మధుసూదన్‌రెడ్డి శనివారం తెలిపారు. 6న పాలపళ్ల సైజు, 7న సేద్యపు ఎద్దుల విభాగంలో పోటీలు ఉంటాయన్నారు. పోటీల్లో పాల్గొనదలచిన వారు 9704603581, 9440339608 నెంబర్లను సంప్రదించాలన్నారు.

చిన్నారులకు సాంస్కృతిక కార్యక్రమాలు

శ్రీచౌడేశ్వరీ దేవి ఉత్సవాలను పురస్కరించుకుని ఈనెల 6వ తేదీ సాయంత్రం న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని సంతమార్కెట్ ఆవరణంలో ముద్దుపాపల పోటీలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల బాలబాలికల సాంస్కృతిక కార్యక్రమాలు, భరతనాట్యం, కూచిపూడి నాట్యం, పాటల పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకుడు అడ్వకేట్ సోమశంకర్‌యాదవ్ శనివారం తెలిపారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేస్తామన్నారు.

పంటల నమోదు పూర్తి చేయాలి

గూడూరు రూరల్: రబీ పంటల నమోదును ఈ నెల 20 లోపు పూర్తి చేసుకోవాలని శనివారం వ్యవసాయ అధికారి శ్రీవర్ధన్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రబీలో రైతులు వివిధ రకాల పంటలను సాగు చేశారన్నారు. వాటిలో ఇప్పటికే 80 శాతానికి పైగా నమోదు చేశామన్నారు. మిగిలిన రైతులు ఈ నెల 20లోపు వ్యవసాయ సిబ్బందిని సంప్రదించి నమోదు చేసుకోవాలన్నారు. అలాగే పీఎం కిసాన్ ఈకేవైసీ పెండింగ్ ఉన్న రైతులు వెంటనే పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు.

శాశ్వత అన్నదానానికి భిక్షాటన



భిక్షాటనకు బయలుదేరుతున్న శివస్వాములు, ఆలయ సిబ్బంది

గడివేముల: మండల పరిధిలోని గడిగరేవుల గ్రామ సమీపంలో వెలసిన శ్రీ దుర్గాభోగేశ్వరాలయంలో శాశ్వత అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఈఓ చంద్రశేఖరరెడ్డి భిక్షాటన చేపట్టారు. శనివారం మండల కేంద్రమైన గడివేములలో శివభక్తులతో కలిసి భిక్షాటన చేపట్టారు. అన్నదాన కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చినట్లు ఆలయ ప్రధానార్చకులు శ్యాంసుందర్‌శర్మ తెలిపారు. అన్నదాన కార్యక్రమంలో తమ సాయం చేయాలని ఈఓ కోరారు.

ప్రజలకు అందుబాటులో ఉండండి

గడివేముల: గ్రామాల్లో ప్రజలకు అందులోబాటులో ఉండాలని ఎంపీడీఓ విజయసింహారెడ్డి సచివాలయ సిబ్బందికి సూచించారు. శనివారం మండల పరిధిలోని చిందుకూరు, గడిగరేవుల గ్రామాల సచివాలయాలను తనిఖీ చేసి వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు. సర్పంచ్ రామ్మోహన్‌రెడ్డి, ఈఓఆర్డీ అబ్దుల్ ఖాలీక్, పంచాయతీ కార్యదర్శి ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

గృహ సారథులే రథసారథులు

- కోడుమూరులో మూడోసారి వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేద్దాం
- ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్





మాట్లాడుతున్న కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్, సమావేశానికి హాజరైన కర్నూలు మండల సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు

కర్నూలు (న్యూటౌన్): 'వైఎస్సార్‌సీపీ గృహసారథులే రథసారథులు.. ఇప్పటి నుంచే పార్టీ పటిష్టతకు సైనికుల్లా పని చేయాలి. 2024 ఎన్నికల్లో కోడుమూరులో మూడోసారి వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజారిటీతో గెలిపించి జగనన్నకు కానుకగా ఇవ్వాలి' అని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ అన్నారు. శనివారం స్టాంటన్‌పురంలోని ఏ జెడ్ ఫంక్షన్ హాలులో కర్నూలు మండల గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో 'మా నమ్మకం నువ్వే జగనన్న' పేరుతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రభుత్వ పథకాల లబ్ధి, వైఎస్సార్‌సీపీ విధి విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం చేయాలన్నారు. కష్టపడి పని చేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. గృహ సారథులు, సచివాలయ కన్వీనర్ల వ్యవస్థను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందించారన్నారు. ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులందరికీ అందేలా చూడాల్సిన బాధ్యత గృహ సారథులు, కన్వీనర్లపైనే ఉందన్నారు. సచివాలయ పరిధిలో తమకు కేటాయించిన 50 గృహాలను తరచూ సందర్శించి ప్రజల సందేహాలను నివృత్తి చేయాలన్నారు.దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేనంత పటిష్టమైన వ్యవస్థ మనకుందని, సమష్టిగా పని చేస్తే మళ్లీ సునాయాసంగా అధికారంలోకి రావడం తథ్యమన్నారు. పాలనా పరమైన సంస్కరణతో ప్రజలకు సంతృప్తికర స్థాయిలో మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కర్నూలు ఎంపీపీ వెంకటేశ్వరమ్మ, వైస్ ఎంపీపీ-2 నెహమ్యా, మండల, గ్రామ సచివాలయం కన్వీనర్ల ఇన్‌చార్జ్ సత్యంరెడ్డి, జెడ్పీటీసీ ప్రసన్నకుమార్, సొసైటీ చైర్మన్లు శేషిరెడ్డి, అమర్‌నాథ్ రెడ్డి, సర్పంచ్ విద్యాసాగర్, ఉప సర్పంచ్‌లు కౌశిక్ రెడ్డి, మల్లశివుడు, ఎంపీటీసీ రామ్‌నాథ్‌రెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షులు వాసు, మాజీ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ మహబూబ్‌బాషా, మాజీ మండల కన్వీనర్ హరినాథ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఏసేపు, మాజీ ఎంపీటీసీ చిన్న లక్ష్మన్న పాల్గొన్నారు.

వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

కల్లూరు: పదో తరగతి విద్యార్థులు ఈ ఏడాది జరగబోయే పబ్లిక్ పరీక్షలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని ఎంఈఓ శ్రీనివాసులు ఉపాధ్యాయులకు సూచించారు. శనివారం లక్ష్మీపురంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం(మైనార్టీ)లో జరుగుతున్న స్టడీ అవర్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పరీక్షల భయం వీడి మానసికంగా ప్రశాంతంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉమాదేవి ఉన్నారు.

ఆసుపత్రికి వెళ్లి పింఛన్ అందజేత



లబ్ధిదారుడి వేలిముద్రలు సేకరిస్తున్న వలంటీర్ సురేష్

సి.బెళగల్: మండల పరిధిలోని పోలకల్ గ్రామానికి చెందిన డేవిడ్ అనారోగ్యంతో నాలుగురోజుల క్రితం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చేరాడు. ఇతడికి నెలనెలా వృద్ధాప్య పింఛన్ అందుతుంది. కాగా ఈ నెల పింఛన్ అతడు కర్నూలు ఆస్పత్రిలో ఉండటంతో తీసుకోలేకపోయాడు. విషయం గ్రహించిన వలంటీర్ సురేష్ ఆస్పత్రికెళ్లి పింఛన్ నగదు రూ.2750 అందజేయడంతో వృద్ధుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నదే జగనన్న లక్ష్యం

కర్నూలు (న్యూటౌన్): ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ అన్నారు. శనివారం కర్నూలు మండలం ఉల్చాల గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కర్నూలు ఎంపీపీ వెంకటేశ్వరమ్మతో కలిసి ఎమ్మెల్యే.. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి బుక్‌లెట్‌ను అందజేశారు. అనంతరం ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి పాలన సాగిస్తున్నారన్నారు.గ్రామ సచివాలయాలు, వలంటీర్ వ్యవస్థ ద్వారా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమ పాలన సాగిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల మాజీ ఉపాధ్యక్షులు వాసు, ఉల్చాల గ్రామ సర్పంచ్ విద్యాసాగర్, సొసైటీ చైర్మన్ అమర్‌నాథ్ రెడ్డి,కర్నూలు మండల ఇన్‌చార్జ్ ఎంపీడీఓ ఎస్ భాస్కర్‌నాయుడు, పీఆర్ ఏఈ రవిమోహన్‌రెడ్డి, ఈఓఆర్డీ నాగేశ్వర్‌రెడ్డి, ఏపీఓ మహమ్మద్ బాషా, ఏఈఓ మోహన్‌రెడ్డి, వీఆర్‌ఓ వెంకటసుబ్బానాయుడు, హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ రామేశ్వరి, గొర్రెల సంఘం చైర్మన్ గోకారి, వైఎస్సార్‌సీపీ 12వ వార్డు ఇన్‌చార్జ్ పసుల సుధాకర్, వార్డుమెంబర్లు, గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారుడికి సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్

జీవనోపాధులను మెరుగుపరుచుకోండి

- డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటసుబ్బయ్య



మహిళలతో మాట్లాడుతున్న పీడీ వెంకటసుబ్బయ్య

ఓర్వకల్లు: పొదుపు మహిళలు ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా జీవనోపాధులను మెరుగుపరుచుకోవాలని డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ వైకేపీ వెంకటసుబ్బయ్య సూచించారు. శనివారం సాయంత్రం మండలంలోని లొద్దిపల్లె గ్రామంలోని ఇందిర మహిళా గ్రామైక్య సంఘం మహిళలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ప్రభుత్వం అందిస్తున్న రుణాల ద్వారా ఎలాంటి లబ్ధి పొందారని తెలుసుకున్నారు. పొదుపు మహిళలు మరింత లబ్ధి చెందాలంటే స్త్రీనిధి, ఉన్నతి ద్వారా రుణాలు తీసుకొని పెరటి కోళ్లు, లేయర్డు కోళ్లు(గుడ్లు పెట్టే కోళ్లు), పొట్టేళ్ల పెంపకం, పాడి గేదెలు, బోటిక్, టైలరింగ్ మెటీరియల్స్, సీడ్ కాపిటల్ తదితర వ్యాపారాల చేసుకుని మరింత జీవనోపాధి పొందాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీడీ శ్రీధర్‌రావు, ఏపీఎం వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

పూర్తి వేతనం పొందేలా పని చేయండి



మస్టర్‌ను పరిశీలిస్తున్న ఏపీఓ

కల్లూరు: ఉపాధి హామీ పథకం కింద పనిచేసే వేతనదారులు పూర్తి వేతనం పొందేలా ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం పని చేయాలని ఏపీఓ మద్దేశ్వరమ్మ సూచించారు.శనివారం బస్తిపాడు గ్రామ సమీపంలోని వంకలో పూడికతీత పనులను పరిశీలించి, మస్టర్లను తనిఖీ చేశారు. కూలీల సంఖ్యను పెంచాలని ఫీల్డ్ అసిస్టెంట్‌ను ఆదేశించారు. కూలీలు తప్పనిసరిగా నాలుగు గంటలు పని చేయాలన్నారు. కార్యక్రమంలో ఏపీఓ శ్రీనివాసులు,ఫీల్డ్‌అసిస్టెంట్ లక్ష్మన్న పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రం తనిఖీ



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ శివశంకర్‌నాయక్

సి.బెళగల్: త్వరలో జరగనున్న శాసన మండలి ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాన్ని శనివారం తహసీల్దార్ శివశంకర్‌నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసన మండలి ఎన్నికల్లో ఓటు హక్కుకు 987 మంది పట్టభద్రులు, 22 మంది టీచర్లు నమోదు చేసుకున్నారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు మార్చిలో జరిగే అవకాశం ఉండటంతో ఇప్పటి నుంచే ఓటర్ల నమోదు, పోలింగ్ కేంద్రాల ఎంపిక తదితర ఏర్పాట్లపై చర్యలు చేపట్టామన్నారు.

నేడు ఆర్టీసీ 1983 బ్యాచ్ సూపర్‌వైజర్ల సమావేశం

కర్నూలు(రాజ్‌విహార్): రోడ్డు రవాణా సంస్థ 1983 బ్యాచ్ ట్రాఫిక్ సూపర్‌వైజర్ల ఆత్మీయ సమావేశం ఆదివారం నిర్వహించనున్నట్లు కర్నూలు-1, 2 డిపోల రిటైర్డు మేనేజర్లు కేడీఎస్ ప్రసాద్, గద్వాల ఈరన్న శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కర్నూలులోని రాజ్‌విహార్ సమీపంలో ఉన్న జ్యోతి మాల్ రెండో అంతస్తులోని సమావేశపు హాలులో ఉదయం 10 గంటలకు జరిగే ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని తమ బ్యాచ్ అధికారులు హాజరు కానున్నారని, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఉన్నవారంతా హాజరై జయప్రదం చేయాలని కోరారు.

విజయానికి సైనికుల్లా పనిచేయాలి





మాట్లాడుతున్న కాటసాని రాంభూపాల్‌రెడ్డి. చిత్రంలో బీవై రామయ్య, హాజరైన గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు

- వైఎస్సార్‌సీపీ కర్నూలు, నంద్యాల జిల్లాల అధ్యక్షులు బీవై రామయ్య, కాటసాని రాంభూపాల్‌రెడ్డి

కల్లూరు: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి గృహసారథులు, కన్వీనర్లు సైనికుల్లా పనిచేయాలని వైఎస్సార్‌సీపీ కర్నూలు, నంద్యాల జిల్లాల అధ్యక్షులు బీవై రామయ్య, కాటసాని రాంభూపాల్ రెడ్డి సూచించారు. శనివారం సాయంత్రం కల్లూరు అర్బన్‌లోని రావూరి గార్డెన్స్‌లో గృహసారథులు, కన్వీనర్లు, వలంటీర్ల విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. మూడున్నరేళ్లలో అందించిన పథకాలను, చేసిన మంచి పనులను వలంటీర్లు, కన్వీనర్లు, గృహసారథుల సమన్వయంతో ప్రజలకు వివరించాలన్నారు. ప్రతిపక్షపార్టీలు, వారి అనుకూల మీడియా కలిసి ప్రభుత్వ పథకాలను విస్మరించి అసత్యాలను ప్రచారం చేస్తున్నారన్నారు. వాటిని తిప్పి కొట్టి నిజాలను ప్రజలకు తెలపాలన్నారు. టీడీపీ హయాంలో పడిన ఇబ్బందులను, జగనన్న హయాంలో సులభంగా అందుతున్న పథకాలను గుర్తు చేయాలన్నారు. చంద్రబాబు నాయుడు హామీలిచ్చి విస్మరించిన వైనాన్ని, ప్రస్తుత ముఖ్యమంత్రి ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఇప్పటికే 98 శాతం నెరవేర్చిన విషయాన్ని ప్రతిఒక్కరికీ వివరించాలన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయించి, ఆయన విజయానికి కృషి చేయాలన్నారు. సమావేశంలో పార్టీ పాణ్యం నియోజకవర్గ పరిశీలకులు, నంద్యాల జెడ్పీటీసీ సభ్యుడు గోకుల్ కృష్ణారెడ్డి, పట్టభద్రుల ఎన్నికల ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యవేక్షకులు కుమారస్వామి రెడ్డి, డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక, కార్పొరేటర్లు మిద్దె చిట్టెమ్మ, సాన శ్రీనివాసులు, మైతాపు నరసింహులు, ఎరుకల వెంకటేశ్వర్లు, సాపురు మాధురి, దండు లక్ష్మీకాంతరెడ్డి, ఇప్పల నారాయణరెడ్డి, లక్ష్మిరెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు కృష్ణమూర్తి, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతురెడ్డి, వార్డు ఇన్‌చార్జ్‌లు శ్రీధర్‌రెడ్డి, వీరయ్య, బాలచంద్రారెడ్డి, షరీఫ్ పాల్గొన్నారు.

42వ వార్డు కార్పొరేటర్ ఎన్నికకు సన్నద్ధం

- ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని ఎన్నికల కమిషన్ ఆదేశం

కర్నూలు (టౌన్): నగరపాలక సంస్థలో ఖాళీ అయిన 42వ వార్డుకు ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ సన్నద్ధం అవుతోంది. అందులో భాగంగానే శనివారం ఓటర్ల జాబితా సిద్ధం చేయాలంటూ ఆదేశాలు జారీచేసింది. నగరపాలక సంస్థకు 2021 మార్చిలో జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో 42వ వార్డుకు వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్ కాశిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి ఎన్నికయ్యారు. గతంలో జరిగిన ఓ హత్య కేసులో ముద్దాయిగా ఉన్న ఆయనకు సుప్రీం కోర్టు యావజ్జీవ శిక్ష ఖరారు చేసింది.దీంతో ఆయన జైలుశిక్ష అనుభవిస్తున్నాడు. ఈ ఎన్నికను రద్దు చేయడంతో తాజాగా మరోసారి ఎన్నికను నిర్వహించాల్సి ఉంది. అందులో భాగంగా ఈ నెల 27లోపు ఖాళీగా ఉన్న 42వ వార్డులో తాజాగా ఫొటో ఓటర్ల జాబితాతో పాటు ఈ ఏడాది జనవరి 5వ తేదీ కొత్తగా నమోదు చేసుకున్న ఓటర్లను కలుపుకొని జాబితాను సిద్ధం చేయాలని ఎన్నికల కమిషన్ కర్నూలు నగరపాలక సంస్థకు ఆదేశాలు జారీ చేసింది.

కేన్సర్‌పై అవగాహన అవసరం



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న వైద్యులు

ఓర్వకల్లు: కేన్సర్ వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని కర్నూలు మెడికల్ కళాశాల సామాజిక వైద్యశాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ సింధియా శుభ ప్రద అన్నారు. ప్రపంచ కేన్సర్ దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక క్లస్టర్ ఆరోగ్య కేంద్రం వద్ద అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు బాధపడే ప్రాణాంతక వ్యాధుల్లో కేన్సర్ ఒక్కటన్నారు. ఈ రకం జబ్బు సోకినవారు సరైన వైద్యసేవలు అందక మృత్యువాత పడేవారన్నారు. ప్రస్తుతం ఈ రకం వ్యాధికి ప్రభుత్వం మెరుగైన వైద్యం కనిపెట్టిందన్నారు. వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. వారి సలహా మేరకు చికిత్స తీసుకోవాలన్నారు. అనంతరం వైఎస్సార్ కంటి వెలుగు పథకంలో భాగంగా డాక్టర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో పలువురికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాల నిమిత్తం రెఫర్ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచు తోట అనూష, స్థానిక వైద్యాధికారిణి మంజుల, వైద్యులు పీవీ శ్రీనివాస కుమార్, బాలకోటయ్య, రాధ, విజయలక్ష్మి, పుష్పలత, రేణుక, కృష్ణమూర్తి, రవి నాయక్, ప్రవీణ, యు.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

– పాణ్యం: మండల పరిధిలోని నెరవాడ మెట్ట వద్ద ఉన్న శాంతిరాం ఫార్మసీ కళాశాలలో శనివారం ప్రపంచ క్యాన్సర్‌డే సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపాల్ మధుసూదన్‌శెట్టి మాట్లాడుతూ యువత పొగాకు, గుట్కా తదితర వాటికి దూరంగా ఉండాలన్నారు. వ్యాయామం, పౌష్టికాహారం తీసుకోవడం వల్ల వ్యాధులు దరిచేరవన్నారు.

వేగం పుంజుకున్న 'ఉపాధి'

- పల్లెల్లో ఉపాధి పనులు ప్రారంభం
- కూలీలకు పుష్కలంగా పనులు
- వ్యవసాయ అనుబంధ పనులకు ప్రాధాన్యత



భూపనపాడు గ్రామంలో ఉపాధి పనులను పరిశీలిస్తున్న ఏపీఓ విజయరాణి

పాణ్యం: గ్రామాల్లో ఉపాధి పనులు ప్రారంభమయ్యాయి. వ్యవసాయ పనులు పూర్తి కావడంతో వలసలు నివారించేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు క్షేత్ర స్థాయిలో ఉపాధి సిబ్బంది సమావేశాలు ఏర్పాటు చేసి గ్రామసభల ద్వారా సేకరించిన తీర్మానాలకు అనుగుణంగా పనులు ప్రారంభించారు. మండలంలో 11,330 మంది జాబ్‌కార్డులు ఉండగా 20,768 మంది కూలీలు ఉండగా రోజుకు కనీసం 5 వేల మంది హాజరు కావాలనేది ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించుకుని ఆ దిశగా చర్యలు తీసుకుంటోంది.

వ్యవసాయ అనుబంధ పనులకు ప్రాధాన్యం

ఉపాధి హామీ పథకం ద్వారా అధికంగా వ్యవసాయ అనుబంధ పనులకు ప్రాధాన్యత ఇస్తున్నారు. మండలంలో అధికంగా ఎస్సార్బీసీ ఆయకట్టు కింద పంటలు సాగు చేస్తున్నారు. ఏటా కాల్వల్లో విపరీతమైన కంపచెట్లు పెరిగి దిగువకు నీరు పారడం కష్టంగా మారుతోంది. ఈ కాల్వలను శుభ్రం చేసి వచ్చే ఖరీఫ్‌కు సాఫీగా నీరు దిగువకు వెళ్లేందుకు పనులు చేస్తారు. అలాగే ఫీల్డ్ ఛానెల్స్, పొలాల రస్తాలు, పొలాల గట్లులాంటి పనులకు మొదటి స్థానం కల్పిస్తారు. మెట్ట పొలాల్లో చదును చేయడం లాంటి వ్యవసాయ పనులు చేసేందుకు అధికారులు తీర్మానాలు చేసుకున్నారు.

ఉద్యాన సాగు పెంచేలా..

సంప్రదాయ పంటలు సాగు చేసిన రైతులకు ఆశించినంత మేర లాభాలు రాకపోవచ్చు. అయితే ఉద్యాన సాగుతో అధిక దిగుబడులు సాధించాలనే లక్ష్యంతో సాగును మరింత పెంచేందుకు అధికారులు లక్ష్యం పెట్టుకున్నారు. మండలంలో 30 మంది రైతులతో 48.44 ఎకరాల్లో సాగు చేయాలని ప్రణాళికలు చేసుకున్నారు. వీటితో అధికంగా మామిడి, కొబ్బరి, పండ్ల సాగు పంటలు సాగు చేయించేందుకు సిద్ధమయ్యారు. ఈ సాగుకు అందిస్తున్న రాయితీల గురించి రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. మొక్క కొనుగోలు నుంచి దిగుబడి వరకు అందే రాయితీల గురించి రైతులకు తెలియజేయడంతో ఈ ఏడాది 30 మంది రైతును ఎంపిక చేయడం జరిగింది. మూడేళ్ల వ్యవధిలో ఉపాధి బడ్జెట్ అంతకంతకూ పెరుగుతోంది. ఈ ఏడాది లేబర్ బడ్జెట్, మెటీరియల్ కలిపి మొత్తం రూ.6.84 కోట్లు.

అడిగినవారందరికీ పని

అడిగిన వారందరికీ ఉపాధి పనులు కల్పిస్తున్నాం. జాబ్ కార్డు లేని వారు దరఖాస్తు చేసుకుంటే 14 రోజుల్లో కార్డు మంజూరు చేస్తాం. ప్రతి రోజు 5 వేల మంది కూలీలు పనులకు హాజరయ్యేలా చూడాలని ఇప్పటికే ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించాం.

– విజయరాణి, ఏపీఓ

పంటల నమోదును వేగవంతం చేయండి



పంట నమోదును పరిశీలిస్తున్న ఏడీఏ రాజశేఖర్

పాణ్యం: పంటల నమోద ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని ఏడీఏ రాజశేఖర్ వ్యవసాయ శాఖ సిబ్బందికి సూచించారు. శనివారం పాణ్యం ఆర్‌బీకే నుంచి సిబ్బందితో ఆన్‌లైన్‌లో మాట్లాడారు. డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న సమస్యలపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పంటల నమోదును వేగవంతం చేశామన్నారు.



శివమాలధారులకు అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

ఎమ్మెల్యే అన్నదానం



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని దంపతులు

కల్లూరు: వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి తన నివాసంలో శనివారం శివమాల ధారులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ముందుగా ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.